
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
సోమవారం 15 జనవరి 2024
5



రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం

▸▸ కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్



రాహులీగాంధీ న్యాయ్ యాత్ర స్టిక్కర్‌ను తన వాహనానికి అంటిస్తున్న పోరిక బలరాంనాయక్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 14: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. మణిపూర్‌లో రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఆదివారం ప్రారంభమైన నేపథ్యంలో మహబూబాబాద్‌లో తన వాహనానికి న్యాయ్ యాత్ర స్టిక్కర్‌ను అతికించారు. ఈ సందర్భంగా బలరాంనాయక్ మాట్లాడుతూ... భారతదేశంలో మరో మహా యాత్రకు రాహుల్‌గాంధీ శ్రీకారం చుడుతున్నారని పేర్కొన్నారు. మణిపూర్ నుంచి ముంబయి వరకు భారత్ జోడో న్యాయ్ యాత్రకు సిద్ధమవుతున్నారని తెలిపారు. రాహుల్‌గాంధీ న్యాయయాత్ర దేశంలో మతతత్వ పార్టీలో భయం మొదలైందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఆయన పేర్కొన్నారు.

పండుగ పూట విషాదం

జిల్లాలో ఆటోను ఢీకొట్టిన కారు

▸▸ అక్కడికక్కడే నలుగురి మృతి
▸▸ పలువురికి తీవ్రగాయాలు

మహబూబాబాద్, జనవరి 14 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లాలో భోగి పండుగ నాడు విషాదం చోటు చేసుకుంది. ఆదివారం జిల్లాలోని కంబాలపల్లి శివారు అటవీశాఖ అర్బన్ పార్కు సమీపంలో గూడూరు వైపు వెళ్తున్న ఆటోను మహబూబాబాద్‌కు వస్తున్న కారు ఎదురుగా ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్ ఇస్లావత్ శ్రీను(35)తో పాటు ఆయన తల్లి పాప(60), కుమారుడు రిత్విక్(4), కుమార్తె రిత్విక(2) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీను అత్త మాలోతు శాంతి, బావమరిది సర్దార్ తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్పంగా గాయాలయ్యాయి.

గూడూరు మండలం చిన్న ఎల్లాపురం ఆమూ తండాకు చెందిన ఆటో డ్రైవర్ ఇస్లావత్ శ్రీను భార్య కోవిడ్‌తో గతంలో మృతిచెందగా, సొంతంగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గుంజేడు ప్రాంతంలో యానిమల్ ట్రాకర్‌గా పనిచేస్తున్నాడు. కాగా, శ్రీనివాస్ తల్లి, ఇద్దరు పిల్లలు, అత్త, బావమరిదిని తీసుకొని ఈ నెల 13న సొంత ఆటోలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ సమీపాన ఉన్న బుడియాబాపు గుడికి తనతోపాటు తన కుమారుడి తలనీలాలు ఇవ్వడానికి వెళ్లాడు. ఆదివారం తిరుగు ప్రయాణంలో మహబూబాబాద్ జిల్లా 365 జాతీయ రహదారిపై కంబాలపల్లి అర్బన్ పార్కు వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.

కాగా, కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మగుడికి నలుగురు మిత్రులతో వెళ్లి తిరిగి వస్తున్న మహబూబాబాద్ మండలం మల్యాల పీహెచ్‌సీ డాక్టర్ బాదావత్ తిరుపతితో పాటు కురవి మండలానికి చెందిన గుగులోత్ ప్రవీణ్, మాలోత్ భరత్, మహేష్, వసంత్‌లు కూడా గాయపడ్డారు. కారు నడిపింది డాక్టర్ తిరుపతి అని పోలీసులు తెలిపారు. మృతదేహాలను మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. గాయపడిన వారిని ఏరియా ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం జాయిన్ చేశారు.



పాప (ఫైల్)



ఇస్లావత్ శ్రీనుతో పాటు కుమారుడు రిత్విక్, కుమార్తె రిత్విక



కంబాలపల్లి శివారు అటవీశాఖ అర్బన్ పార్కు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం దృశ్యం



ప్రమాదానికి ముందు నాగార్జునసాగర్ బుడియాబాపు గుడి వద్ద బంధువులతో దిగిన ఫొటో

వైభవంగా భోగి

▸▸ ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు
▸▸ ముగ్గులతో కళకళలాడిన లోగిళ్లు
▸▸ జిల్లాలో ఆరంభమైన సంక్రాంతి సంబురాలు



మహబూబాబాద్‌లో సుధాకరశాస్త్రి ఇంట్లో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న దృశ్యం



◂ మహబూబాబాద్ ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న వాసవి క్లబ్ కపుల్స్ బాధ్యులు



మహబూబాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మా అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసిన భోగిమంటలు ▾

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 14: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా ఆడ పడుచులు ఇంటి ముంగిళ్లలో వేసిన అందమైన ముగ్గులు, భోగి మంటలు, గంగిరెద్దుల కోలాహలంతో జిల్లా వ్యాప్తంగా ఆదివారం భోగి పండుగను వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారక ముందే భోగి మంటల తో మొదలుకుని కుటుంబంలో ఆనందోత్సాహం మొదలైంది. ఇంటిల్లిపాది తలంటు స్నానాలు ఆచరించి నూతన దుస్తులు ధరించారు. ప్రతి ఇంటి ముంగిట సంస్కృతి, సంప్రదాయలు ఉట్టిపడేలా మహిళలు రంగవల్లులను వేసి గొబ్బెమ్మలు, రేగుపండ్లు, పిండివంటలు, గరక, నవధాన్యాలు పెట్టి ఆనందోత్సవాల నడుమ భోగి వేడుకలు నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడు రంగావఝ్ఝల సుధాకరశాస్త్రి నివాసంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. తాటిపాముల నర్సింహమూర్తి స్వగృహంలో ముప్పై సంవత్సరాలుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేసి చిన్నారులకు భోగి పండ్లు పోస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, రాధాదేవి, కౌశిక్, అభినవ్ పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మా అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి మంటలు వేయగా బొడ్డుపల్లి ఉపేందర్, ఘనపురపు అంజయ్య, నల్లు సుధాకర్‌రెడ్డి, కామ సంజీవరావు, రమేష్, పాల బిందెల మల్లయ్య బండారు వెంకటరమణ, వీరారెడ్డి, తండ సదానందం, ఇనుగుర్తి సుధాకర్, దుడ్డెల రాంమ్మూర్తి, పరందామయ్య, అంబాల శివకుమార్, పింగ్రాల రాందాస్, ధీరజ్ సుహాస్, మెహర్‌సుహాస్ పాల్గొన్నారు. సెవెన్ హిల్స్‌లో నిర్వహించిన భోగి వేడుకల్లో సెవెన్ హిల్స్ కమిటీ బాధ్యులు కోట సంజీవరెడ్డి, బండారు వెంకటరమణ, ఉప్పల శ్రీనివాస్, బ్రాహ్మణపల్లి శ్రీనివాస్, తోట విజయ్‌కుమార్, శిరీష పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 13వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలకు నగదు, మెమెంటోలను అందజేశారు. 27వ వార్డులో సీపీఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ స్థానాల్లో గెలుపొందిన లీలాభవాని, అర్షం సింధు, దొంతమల్ల స్రవంతి, కాడబోయిన భవానిలకు నగదు పారితోషికాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథి, వెలుగు శ్రావణ్, మామిండ్ల సాంబలక్ష్మి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, హర్షవర్ధన్, దుర్గాప్రసాద్, ప్రవీణ్, శ్రీనాథ్, అశోక్, వికాస్, శివ, పూర్ణ, సాయి, వేణు, మధు పాల్గొన్నారు.

వాసవిక్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాలె యోగీశ్వర్‌రావు, ఈగ శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, ఇమ్మడి కృష్ణ మూర్తి, మాలె శ్రవణ్‌కుమార్, వల్లాల రమేష్, జంగాల సదాశివుడు, మాలె నవీన్‌కుమార్, ఇమ్మడి రవికుమార్ పాల్గొన్నారు. పట్టణం లోని 31వ వార్డులో కౌన్సిలర్ హర్షికరావిష్ భోగి మంటలు వేశారు. వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేయగా, వేమిశెట్టి కిశోర్‌కుమార్, సోమ రజిని, రాధాకృష్ణ, ప్రభాకర్, స్రవంతి, శ్రీరాం, మంజుల, ఆలేఖ్య, గిరిధర్‌గుప్తా, ఇమ్మడి రవి, రాజేశ్వర్‌రావు, వెంకటేష్, శ్రీనివాస్, లక్ష్మీకాంతరావు, సోమయ్య, సుమతి, సింధు పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో...

మహబూబాబాద్ మండలం కంబాలపల్లిలో నేత్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. బెల్లంకొండ శ్రీనివాస్, ఉపేందర్‌రెడ్డి, వాణిదేవి, శ్రీధర్ రెడ్డి, రాజశేఖర్, శ్రీను, నిఖిల్, మహేష్, రాజు పాల్గొన్నారు.

- చిన్నగూడూరు మండలం లోని ఆయా గ్రామాల్లో భోగి వేడుకల్లో భాగంగా చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు.

మిగతా 8వ పేజీలో



మహబూబాబాద్‌లో అర్చకుడు తాటిపాముల నర్సింహమూర్తి నివాసంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు



కురవి శ్రీవీరభద్రస్వామి దేవాలయానికి భారీగా తరలివచ్చిన భక్తులు

రద్దు బాటలో మార్కెట్ కమిటీలు

▸▸ ముందుగా కేసముద్రం మార్కెట్ కమిటీ రద్దు
▸▸ పండుగ తర్వాత మహబూబాబాద్ కమిటీ

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 14: రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీలను హోదాలను బట్టి రద్దు చేస్తోంది. జిల్లాలోని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పాలక మండలిని మొదటి విడతలో అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ (ఎంకేటీ-1) డిపార్ట్‌మెంట్ జీవో 160 ప్రకారం తేది.12-01-2024న రద్దు చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్ రావు శనివారం రాత్రి కేసముద్రం మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర్‌కు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్కెట్ కమిటీలు రద్దయిన తర్వాత పర్సన్ ఇంచార్జిగా వరంగల్ రీజియన్ డీడీఎం అజ్మీర రాజును నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆదేశాలు తక్షణం అమల్లో ఉంటాయని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, సంక్రాంతి పండుగ తర్వాత రెండో విడత మార్కెట్ కమిటీల రద్దులో మహబూబాబాద్ మార్కెట్ పాలక మండలిని రద్దు చేసే అవకాశం ఉంది. ఇక తొర్రూరు వ్యవసాయ మార్కెట్ పాలక మండలి 2022 డిసెంబరులోనే పదవీకాలం ముగియడంతో అది రద్దయిన తర్వాత కొత్తగా పాలకమండలిని ఏర్పాటు చేయలేదు. కొత్త పాలక మండలి లేక తొర్రూరు మార్కెట్ అలాగే ఉండిపోయింది. రాబోయే కొత్త మార్కెట్ కమిటీల్లో ఈ మూడు వ్యవసాయ మార్కెట్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆయా పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, జాటోతు రాంచంద్రునాయక్, యశస్వినిరెడ్డిలు నియమించనున్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

▸▸ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రామయ్య



మహబూబాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 14: ఉద్యోగ, ఉపాధ్యాయులకు గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నూతన ప్రభుత్వం కొత్త సంవత్సరంలో సంక్రాంతి కానుకగా పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో ఏర్పడిన న్యాయపరమైన అడ్డంకులను తొలగించుటకు చర్యలు చేపట్టాలన్నారు. జీవో 2ను రద్దు చేయాలని, ఉన్నత విద్యనభ్యసించటానికి అడ్డంకిగా ఉన్న మెమో నెంబర్ 26 559ను రద్దు చేయాలని, జీవో 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఎలాంటి షరతులు లేకుండా ఉన్నత విద్యకు అవకాశం కల్పించాలని, స్పెషల్ డీఎస్సీ 2002 ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తీర్మానం చేశారు. తొలుత బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. సమావేశంలో వీరస్వామి, తిరుపతి, భద్రునాయక్, నాగార్జున, లాల్‌నాయక్, వెంకన్న, మహేందర్, బాలయ్య, యాకయ్య, దేవేందర్, శ్రీనివాస్, రమేష్, సారయ్య పాల్గొన్నారు.

భారీగా ముందస్తు మొక్కులు

మేడారంలో భక్తుల సందడి వివరాలు 7లో..

▸▸ ఆదివారం లక్ష మంది హాజరు ▸▸ కిక్కిరిసిన గద్దెల ప్రాంగణం



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాక్స్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాక్స్ - చందానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోమ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాక్స్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాక్స్ - చందానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోమ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్



ప్రథమ బహుమతి గెలుచుకున్న అశోక్‌నగర్ (నర్సంపేట) జట్టు

కబడ్డీ విజేత అశోక్‌నగర్ జట్టు

పాలకుర్తిలో ముగిసిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి పోటీలు

పాలకుర్తి, జనవరి 14: ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం అశోక్‌నగర్ జట్టు ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఆ జట్టుకు మెమొంటోతో పాటు రూ.20 వేల నగదు అందించారు. అదేవిధంగా ద్వితీయ బహుమతి పాలకుర్తి మండలం ఈరవెన్ను జట్టు గెలుచుకోగా రూ.15వేలు, తృతీయ బహుమతి రఘునాథపల్లి మండలం మచ్చుపహాడ్ జట్టు గెలుచుకోగా రూ.10 వేలు, నాలుగో బహుమతి పాలకుర్తి యువ చైతన్య యూత్ జట్టుకు రూ.8వేలు, ఐదో బహుమతి ధర్మసాగర్ మండలం పీచర జట్టుకు రూ.6వేలు, ఆరో బహుమతి రఘునాథపల్లి మండలం నిడిగొండ జట్టుకు రూ.4 వేలు నగదు అందించారు.

జనగామ జిల్లా పాలకుర్తిలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కొనసాగిన ఈ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మొత్తం 110 జట్లు పాల్గొన్నాయి. ముఖ్య అతిథులుగా మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంటా రవీందర్, హైదరాబాద్‌కు చెందిన ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ అంజపల్లి నాగమల్లు, రిటైర్డ్ కల్నల్ డాక్టర్ మాచెర్ల భిక్షపతి, పాలకుర్తి, దేవరుప్పల ఎస్సైలు లింగారెడ్డి శ్రావన్‌కుమార్ హాజరై విజేత జట్లకు బహుమతులు అందచేశారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాసరావు, సర్పంచు యాకాంతరావు, వర్రె వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్, దేవగిరి రామన్న, డీ.వీ.ఆర్ శర్మ, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, నాగయ్య, ఉప సర్పంచు తరాల చంద్రబాబు, పెనుగొండ రమేష్, పీఈటీలు సోంమల్లు, శ్రీనివాస్, అశోక్, మహేష్, యాదగిరి, యువ చైతన్య యూత్ బాధ్యులు ఎడవెల్లి సోమేశ్వర్, చిట్యాల రఘు, ఎలమకంటి సందీప్, కమ్మగాని శ్రీకాంత్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

ధర్మసాగర్, జనవరి 14: కాజీపేట మండలం రాంపూర్ ఇండస్ట్రియల్‌లో గంజాయిని ఆదివారం పోలీసులు పట్టుకున్నట్టు సీఐ శ్రీధర్‌రావు తెలిపారు. బిహార్ రాష్ట్రంలోని సింగేశ్వర్ గ్రామంలోని మాదేపురం జిల్లాకు చెందిన చోటు కుమార్ ప్రస్తుతం హైదరాబాద్ కాటేదాన్‌లో క్యాటరింగ్ బాయ్‌గా పని చేస్తున్నాడు. కొద్ది రోజుల నుంచి విశాఖపట్నం నుంచి కాజీపేట మీదుగా రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియాకు వచ్చి గంజాయిని అమ్ముతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం రాంపూర్ ఇండస్ట్రియల్‌లో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా నిందితుడు చోటు కుమార్ రెండు బ్యాగ్‌లతో అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు చోటు కుమార్‌వద్ద ఉన్న బ్యాగ్‌లను తనిఖీ చేయగా బ్యాగ్‌లో గంజాయి కనిపించడంతో పోలీసులు చోటు కుమార్‌ను అదుపులోకి తీకున్నారు. అతడి వద్ద ఉన్న రూ.ఐదు లక్షల 22,500 విలువ గల 20.9కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. కాగా, ఈ కేసులో నిందితుడికి సహకరించి మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

రైస్‌మిల్ ట్యాంక్‌లో పడి కూలి మృతి


మృతి చెందిన బుద్దన్‌కుమార్

ధర్మసాగర్, జనవరి 14: హనుమకొండ జిల్లా రాంపూర్ బాయిల్డ్ రైస్‌మిల్ ట్యాం క్‌లో పడి బిహార్‌లోని హరినిత్‌కు చెందిన బుద్దన్‌కుమార్ (21) అనే కూలి మృతి చెందినట్టు సీఐ శ్రీధర్‌రావు ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బిహార్‌లోని హరినిత్‌కు చెందిన కొంత మంది కూలీలు హ మాలీ పనిచేసేందుకు రెండు నెలల కింద ట మారుతి ఆగ్రోస్ బాయిల్డ్ రైస్ మిల్ ఇండస్ట్రీయల్‌లో పనిచేసేందుకు వచ్చారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం పది గంటల ప్రాంతంలో హమాలీ పనులు చేస్తుండగా బియ్యం ట్యాంక్‌లో నుంచి బాయిల్డ్ రైస్ కిందికిరాకపోవడంతో, ట్యాంక్‌లో ఏదో తట్టిందని పరిశీలించినా ఏమి కనిపించక పోవడంతో బుద్ద కుమార్ బియ్యం ట్యాంక్ లోపలికి దిగాడు. ట్యాంక్ చుట్టూ ఆగిన బియ్యాన్ని చేతుల సాయంతో తొలగిస్తుండగా పైన ఆగి ఉన్న బియ్యం ఒక్కసారిగా బుద్ద కుమార్‌పై పడడంతో శ్వాస ఆడక మృతి చెం దాడు. బియ్యం ట్యాంక్ లోపలికి వెళ్లిన బుద్ద కుమార్ ఎంతసేపటికీ బయటికి రాకపోవడంతో సమీపంలో ఉన్న వారు పైకి వెళ్లి చూడగా బుద్దకుమా ర్ మృతి చెంది కనిపించాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హసన్‌పర్తి- ఉప్పల్ మధ్య

రవాణా మరింత మెరుగు

- పూర్తయిన మూడో లైన్, విద్యుదీకరణ పనులు
- అందుబాటులోకి వచ్చిన కొత్త రైలు మార్గం


పనులు పూర్తయిన హసన్‌పర్తి రోడ్-ఉప్పల్ రైలు మార్గం

హనుమకొండ, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): కాజీపేట- బల్లార్షా విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హసన్‌పర్తి రోడ్డు- ఉప్పల్ మధ్య 12.7 కి.మీ. మేర విద్యుదీకరణతో పాటు మూడోలైన్ పనులు పూర్తయ్యాయి. ఈ మార్గం ప్రస్తుతం అందుబాటులోకి వచ్చింది. కూడా. కాజీపేట- బల్లార్షా మధ్య ఉన్న సెక్షన్‌గ్రాండ్ ట్రంక్ రూట్‌లో ఉత్తర ప్రాంతాలను దేశంలోని దక్షిణ ప్రాంతంతో కలుపే కీలకమైన రైలు మార్గం ఇది. దీంతో ఈ ప్రాజెక్టు కింద ఇది వరకు చేపట్టిన పనులు కలుపుకొని ఇప్పుడు మొత్తం 131.7 కి.మీ. మేర పూర్తయింది. గతంలో పూర్తయిన రాఘవపురం - మందమర్రి సెక్షన్‌తో కలిపి కాజీపేట - బల్లార్షా సెక్షన్‌లో మొత్తం 164 కి.మీ. మేర విద్యుదీకరణ సౌకర్యంతో పాటు మూడో లైన్ అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 159 కి.మీ. పరిధిలో పనులు జరుగుతున్నాయి. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలో 12.7 కి.మీ. మేర హసన్‌పర్తి - ఉప్పల్ మధ్య ఈ మూడోలైన్ పనులు పూర్తయ్యాయి. దీనివల్ల ఈ ప్రాంత సామాజిక- ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుంది. మూడో లైన్ ప్రారంభించడం వల్ల ఈ గ్రాండ్‌ట్రంక్ రూట్‌లో సరుకు రవాణా, ప్యాసింజర్ రైళ్ల రద్దీ మరింత తగ్గుతుంది. మిగిలిన ప్రాంతంలో కూడా పనులు వేగంగా జరుగుతున్నాయి.

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ మాట్లాడుతూ.. హసన్‌పర్తి-ఉప్పల్ మధ్య ట్రిప్లింగ్, విద్యుదీకరణ పనులను పూర్తి చేసిన సికింద్రాబాద్ డివిజన్, నిర్మాణ సంస్థ సిబ్బందిని అభినందించారు. కాజీపేట-బల్లార్ష ట్రిప్లింగ్ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల ఈ మార్గంలో రద్దీ తగ్గుతుందని, సరుకు రవాణా, ప్యాసింజర్ రైళ్ల రాకపోకలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.

రూ. 2063 కోట్లతో..

కాజీపేట-బల్లార్షా సెక్షన్‌లో మిగిలిన భాగంలో ట్రాఫిక్, ట్రిప్లింగ్, విద్యుదీకరణ పనులను మరింత వేగవంతం చేయడానికి 2015-16 సంవత్సరంలో 202 కి.మీ (తెలంగాణ-159 కి.మీ, మహారాష్ట్ర-43 కి.మీ) దూరం రూ.2,063కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేశారు. ఇందులో భాగంగా ఉప్పల్ -రాఘవాపూర్ మధ్య 59 కి.మీ, సిర్పూర్ ఖాగజ్ నగర్-మాణిక్‌ఘర్ మధ్య 60 కి.మీ మేర పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. గ్రాండ్‌ట్రంక్ రూట్‌లో ఉన్న ఈ మెయిన్‌లైన్ ప్యాసింజర్, సరుకు రవాణా రెండింటిలో నిరంతర వృద్ధిని సాధిస్తోంది.

శాఖల మధ్య పోరు.. భక్తుల బేజారు..

● నిలిచిపోయిన కొండాయి - మేడారం బీటీ రోడ్డు పనులు ● 2016లో రూ.29కోట్లతో ఆర్‌అండ్‌బీ శాఖ ప్రణాళికలు ● అడవిలో నిర్మాణంపై కోర్టును ఆశ్రయించిన అటవీశాఖ ● ప్రతీ జాతరకు ఇబ్బంది పడుతున్న భక్త జనం

మేడారం, జనవరి 14: ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం కొండాయి నుంచి మేడారం రావడానికి ఊరట్టం వరకు బీటీరోడ్డు నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. మరికొన్ని రోజుల్లో మహా జాతర జరగనున్న నేపథ్యంలో భక్తులకు తిప్పలు తప్పేలా లేవు. జాతరకు మూడు రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరవుతారు. రోడ్డు పనులు చేపట్టకపోవడంతో ఈసారి కూడా అవస్థలు పడాల్సిందే.

రూ.29 కోట్లతో...

కొండాయి-మేడారం రోడ్డు నిర్మాణానికి 2016లో రూ.29కోట్లతో ప్రణాళికలు రూపొందించారు. అదే ఏడాది రోడ్లు, భవనాల శాఖ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించింది. మేడారం మహా జాతరకు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర రాష్ట్ర నుంచి భక్తులు రావడానికి ఈ రోడ్డును నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. భక్తులకు దూరభారం తగ్గించేందుకు ఈ చర్యలు చేపట్టారు. అయితే.. ఈ నిర్మాణాన్ని అటవీ శాఖ అడ్డుకుంది. ఈ క్రమంలోనే 2018 జాతరలో అప్పటి భూపాలపల్లి కలెక్టర్ ఆకునూరి మురళి జోక్యం చేసుకుంటూ ఈ రహదారిని నిర్మిస్తే కొండాయి, మల్యాల, కొత్తూరు, ఐలాపూర్ తదితర గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని భావించారు. రోడ్డు నిర్మాణానికి ఫారెస్టు అధికారులు అనుమతి ఇవ్వని నేపథ్యంలో ఈ మట్టిరోడ్డుపై కనీసం కల్వర్టులైనా కట్టినిస్తే కొంతైనా సౌలభ్యం ఉంటుందనుకున్నారు. ఈ క్రమంలో రూ. 2.5కోట్ల వ్యయంతో కల్వర్టుల నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ అధికారులు శ్రీకారం చుట్టారు. అయితే.. కల్వర్టుల నిర్మాణం పేరుతో వన సంపదను ధ్వంసం చేశారంటూ ఫారెస్టు అధికారులు రోడ్లు, భవనాల శాఖపై కేసు పెట్టి కోర్టును ఆశ్రయించడంతో అప్పటినుంచి ఈ పనులు ఆగిపోయాయి. దీంతో మేడారం భక్తులకు రవాణా సౌకర్యానికి మోక్షం కలగలేదు.

14 కిలోమీటర్ల మట్టిరోడ్డు

మేడారం మహాజాతరకు కొండాయి మీదుగా మేడారం చేరుకునే భక్తులకు ప్రతీ జాతరకు అవస్థలు తప్పడం లేదు. ఈ రహదారి మీదుగా రావాలంటే 14 కిలోమీటర్ల మట్టి రోడ్డుపై ప్రయాణించాల్సిందే. జాతర జరిగినప్పుడల్లా ఈ రహదారిపై తాత్కాలికంగా మట్టి పోసి గుంతలు పూడ్చుతున్నారు తప్ప.. శాశ్వత పనులు చేపట్టడం లేదు. ఈ నేపథ్యంలో సెప్టెంబరులో సంభవించిన వరదలకు ముంపునకు గురైన కొండాయి పరిసర గ్రామాలకు ఇటీవల ప్రత్యామ్నాయ రహదారి కోసం ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి కోండ్రెడ్ వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టి మట్టిరోడ్డుకు మళ్లీ మరమ్మతులు చేపట్టారు. దీంతో శాశ్వత నిర్మాణం లేక ఫిబ్రవరిలో జరిగే మహాజాతరలో కూడా ఈ మట్టి రోడ్డుపైనే భక్తులు ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో భక్తులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు.


మట్టితో అస్తవ్యస్తంగా తయారైన కొండాయి - మేడారం రోడ్డు


కోండ్రేడ్ వద్ద నిర్మించిన పైప్ కాజ్‌వే

కోర్టులో కేసు ఉంది..

రఘువీర్, ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

కొండాయి-మేడారం రోడ్డు నిర్మాణానికి రూ. 29కోట్ల వ్యయంతో శ్రీకారం చుట్టాం. కొండాయి రోడ్డును ఐదు శ్లాబ్ కల్వర్టులు, నాలుగు పైప్ కల్వర్టులు రోడ్డు వైండింగ్‌పనులు రూ.2.5కోట్లతో పూర్తి చేశాం. అటవీ శాఖ అధికారులు ఈ పనులపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసు పరిష్కారమైతేనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.

కోర్టు అనుమతితో చేసుకోవచ్చు..

శిరీష్, వైల్డ్‌లైఫ్ రేంజ్ ఆఫీసర్, తాడ్వాయి

మేడారం భక్తులను ఇబ్బందులు పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. కేవలం అడవులు, వన్యప్రాణుల సంరక్షణ కోసమే అటవీశాఖ కోర్టును ఆశ్రయించింది. ఇందుకు సంబంధించిన కేసు కోర్టులో ఉంది. 2018లో నమోదైన ఈ కేసుకు సంబంధించి వాదోపవాదాలు నడుస్తున్నాయి. ఆర్‌అండ్‌బీ శాఖ వారు కోర్టు అనుమతి తీసుకుని పనులు చేసుకోవచ్చు. ఇప్పుడు రోడ్డు నిర్మాణ పనులు చేసుకునే విషయమై మాకు ఎలాంటి ఆదేశాలు లేవు.


గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ

మేడారంలో కోలాహలం

ఆదివారం లక్షమందికి పైగా తరలివచ్చిన భక్తులు

మేడారం, జనవరి 14: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవతలు సమ్మక్క-సారలమ్మల సన్నిధి కిక్కిరిసింది. తల్లులను దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం తండోపతండాలుగా తరలివచ్చారు. సుమారు లక్షమంది సందర్శించారని ఈవో రాజేంద్రం తెలిపారు. ఫిబ్రవరి 21 నుంచి నాలుగు రోజులపాటు మహాజాతర ఘనంగా జరగనుంది. ఈ నేపథ్యంలో వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు కుటుంబ సమేతంగా మేడారం చేరుకొని ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ క్రమంలో మేడారం వచ్చిన భక్తులు ముందుగా జంపన్నవాగు పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలను దర్శించుకున్నారు. పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, చీరె సారె, కొబ్బరికాయలు బెల్లం(బంగారం) సమర్పించుకొని పూజాలు చేశారు. చల్లగా చూడాలని మొక్కుకున్నారు.


బంగారం మొక్కును సమర్పించేందుకు వస్తున్న భక్తులు

సౌకర్యాలు లేక ఇబ్బందులు

మేడారం వనదేవతలను దర్శించుకోవడానికి వస్తున్న తమకు సరైన సౌకర్యాలు లేవని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్లు, తాగునీరు, మహిళలు దుస్తువులు మార్చుకునే గదులు, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ లాంటి ముఖ్యమైన సౌకర్యాలను కూడా అధికారులు సమకూర్చడం లేదని అంటున్నారు. మహాజాతరకు ముం దుగానే వస్తున్న తమకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.


క్యూలైన్‌లో వస్తున్న భక్తులు


జంపన్నవాగులో స్నానాలు చేస్తున్న భక్తులు

గల్లీలో ఎవరున్నా.. ఢిల్లీలో మోదీ ఉండాలి..

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 350సీట్లు ● కొత్తకొండ దేవాలయాభివృద్ధికి రూ.10లక్షలు ● ఎంపీ బండి సంజయ్


కొత్తకొండలో గుమ్మడికాయ మొక్కులు చెల్లిస్తున్న ఎంపీ బండి సంజయ్‌కుమార్

భీమదేవరపల్లి, జనవరి 14: గల్లీలో ఏ పార్టీ ఉన్నా.. ఢిల్లీలో మాత్రం నరేంద్రమోదీ ప్రభుత్వం ఉండాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారులకు బండి సంజయ్ మొక్కులు చెల్లించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అయోధ్య రామమందిర నిర్మాణాన్ని ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. రామ మందిరం అక్షింతలను పంపిణీ చేస్తున్న ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తున్నాయని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. బీజేపీ పార్టీ ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తానన్నారు. తాను పార్టీకి కట్టుబడి ఉంటానన్నారు. బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్‌తో తనకు ఎలాంటి శత్రుత్వం లేదన్నారు. బీజేపీ పార్టీ రాబోయే ఎన్నికల్లో సొంతంగా 350 సీట్లు గెలుపొందుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేస్తే మూసీనదిలో వేసినట్లేనని విమర్శించారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్‌ను విమర్శిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కోపం వస్తోందన్నారు. దీంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు రెండు ఒకటేనని ఆరోపించారు. తమ పిల్లలు మంచి బట్టలు వేసుకుంటే కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఓర్వలేకపోతున్నాయన్నారు. అయోధ్యలోని రామమందిరం ప్రారంభానికి రాకపోతే బాబ్రీమసీద్ ప్రారంభోత్సవానికి పోతారా అని ప్రశ్నించారు. కేటీఆర్‌కు ఉన్న అహంకారంతోనే బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓటమి పాలైందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా సంస్కారం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. కొత్తకొండ దేవాలయంలోని శివాలయం అభివృద్ధికి రూ.10లక్షలు ఎంపీ నిధుల నుంచి కేటాయిస్తానని బండి సంజయ్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్‌గౌడ్, మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్‌గౌడ్, జిల్లా నాయకులు దొంగల కొంరయ్య, మండల శాఖ ప్రధాన కార్యదర్శి గోదాల సంపత్, గుండేల్లి సదానందయాదవ్, ఆంటీరు కవిత, నోముల భిక్షపతి, ఆయిత సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రా.. శరభ.. శరభ..

● వీరభద్రనామస్మరణతో మార్మోగిన కొత్తకొండ ● గుమ్మడి కాయలు, కోరమీసాలు చెల్లించుకున్న భక్తులు

భీమదేవరపల్లి, జనవరి 14: వీరభద్రా.... శరభ.. శరభ.. అంటూ భక్తుల శరణుఘోషతో కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం మార్మోగింది. వీరభద్రస్వామి నామస్మరణతో పులకించిపోయింది. ఉత్తర తెలంగాణ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బోగి పండుగను పురస్కరించుకొని ఆదివారం భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. శ్రీఘ్ర దర్శనం, ప్రత్యేక దర్శనం, వీఐపీ దర్శనం, సర్వ దర్శనం.. ఇలా అన్ని క్యూలైన్లు భక్తజనంతో కిక్కిరిసిపోయాయి. ఆలయంతోపాటు పరిసర ప్రాంతాలు వీరభద్ర నామస్మరణతో మార్మోగాయి. పవిత్ర కోనేరులో స్నానాలచరించిన అనంతరం పుట్టు వెంట్రుకలు అప్పజెప్పి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల తాకిడికి క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. దర్శనం కోసం భక్తులు మూడు నుంచి నాలుగుగంటల పాటు వేచి చూశారు. కోరిన కోర్కెలు తీర్చాలని కోడెలను కట్టారు. స్వామివారికి అత్యంత ప్రీతి పాత్రమైన కోరమీసాలు, గుమ్మడి కాయలు భక్తులు అప్పజెప్పారు. తమ గండాలు తొలగాలని గండాదీపంలో నూనె పోశారు.


భక్తులతో కిక్కిరిసిపోయిన క్యూలైన్లు


వీరభద్రాలు వేస్తున్న వీరముష్టులు

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో కిషన్‌రావు, జాతర చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్, దేవాదాయ శాఖ ఏసీ సునీతలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్‌కుమార్, ముల్కనూర్, వంగర ఎస్‌ఐలు సాయిబాబు, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 400 మంది పోలీసులు బందోబస్తును నిర్వహించారు. ముల్కనూర్ ఏకేవీఆర్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, విద్యార్థులు 50 మంది జాతరలో పలు సేవలందించారు. ఆలయ ఈవో కిషన్‌రావు జాతరకు పాలకవర్గ కమిటీ లేకపోవడంతో అన్ని తానై ఏర్పాట్లను పర్యవేక్షించాడు. సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాస్‌లు జాతరకు వచ్చి స్వామివారికి గుమ్మడికాయ మొక్కులు, కోరమీసాల మొక్కులు చెల్లించారు.

బోగి సందర్భంగా ప్రత్యేక పూజలు

బోగి పండుగను పురస్కరించుకొని స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి సూర్య యంత్ర ప్రతిష్టాపన, అరుణ పారాయణం, సూర్య నమస్కారాలు, మహాన్యాసపూర్వ రుద్రాభిషేకం, పుణ్యాహవచనం నిత్య బలిహరణ, అమ్మరికి శ్రీచక్రార్చన, నవావరణ పూజ చండీహోమం నిర్వహించారు. భోగి పండుగను పురస్కరించుకొని నందీశ్వర పూజలు చేశారు. దక్షిణాయనం నుంచి సూర్య భగవానుడు ఉత్తారాయంలోకి ప్రవేశించే సమయంలో ఎవరైతే వీరభద్రుడిని ఆరాధిస్తారో వారికి శత్రుపీడ, శరీర పీడ దరి చేరవని భక్తుల విశ్వాసం.

ప్రారంభమైన ఎడ్లబండ్లు

ప్రతీ ఏడాది బ్రహ్మోత్సవాలలో కుమ్మరులు బోనాలను వండి తమ ఎడ్లబండ్లను ప్రదక్షిణలు చేసిన తర్వాత రోజు నుంచి ఎడ్లబండ్ల కార్యక్రమం జరగడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. దీంట్లో భాగంగా కుమ్మరులు ఆదివారం సాయంత్రం బోనం గద్దె వద్ద వీరభద్రుడికి వీరబోనం చేశారు. కుమ్మరులు బోనాలను నెత్తిన పెట్టుకొని వీరభద్రుడికి ఇష్టమైన ప్రభలతో వెళ్తుండగా శివసత్తులు వీరబోనంతో గటంకుండతో నృత్యాలు చేశారు. వీటి వెనుక అందంగా అలంకరించిన ఎడ్లబండ్లతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి కుమ్మరులు వీరభద్రుడిని దర్శించుకున్నారు. మొదటగా గద్దె వద్ద బోనం సమర్పించారు. కడిపికొండ, ఉల్లిగండ దామెరకు చెందిన మహిళలు గుమ్మడికాయలను ఎత్తుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు.

నేడు సంక్రాంతి బండ్లు తిరుగుట

కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో సోమవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎడ్లబండ్లు తిరుగుతాయి. కొత్తపల్లి గ్రామస్థులు రథోత్సవం జరుగుతుంది. ఎడ్లబండ్లను అందంగా తీర్చిదిద్ది రథాలుగా కొత్తపల్లి నుంచి ఊరేగింపుగా జాతరకు వస్తారు. కొత్తపల్లి ఎడ్లబండ్ల రథాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.


శ్రీవీరభద్రస్వామి


శ్రీభద్రకాళి అమ్మవారు


గుమ్మడికాయ మొక్కులు చెల్లిస్తున్న యువతీ, యువతులు


కుమ్మర ఎడ్లబండ్లు

మార్మోగిన మల్లన్న క్షేత్రం

● అంతా పసుపుమయం.. పరవశించిన భక్తజనం ● సందడిగా ఐనవోలు ఆలయ ప్రాంగణం ● నేడు ప్రభ బండ్ల ప్రదర్శన

ఐనవోలు, జనవరి 14: 'ఐలోని మల్లన్న దండాలో.. నన్నేలు నా తండ్రి దండాలు.. గండాలు తీరితే గండ దీపం పెడుతాం... కోరికలు నెరవేరితే కోడెలను కడుతాం.. పంటలు పండితే పట్నాలు వేస్తాం.. పిల్లజెల్ల సల్లంగా ఉంటే శేవాలు తీస్తాం..' శివమెత్తిన శివసత్తుల ఢమరుకనాదాలతో మల్లికార్జునస్వామి ఆలయం మార్మోగింది. ఒగ్గు పూజారుల ఢమరుకాల హోరు.. టెంకాయ బంధనాలు.. బోగి పర్వదినమైన ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. మొక్కులు తీర్చేందుకు బారుల్లో భక్తులు గంటల తరబడి నిలుచుకున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వేలాదిగా వచ్చిన భక్తులు మొక్కులు చెల్లిస్తూ స్వామి వారిని దర్శించుకుంటున్నారు. శీఘ్ర దర్శనం, విశిష్ట దర్శనం క్యూలైన్లలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు 4 గంటల సమయం పట్టింది. ఆలయ ప్రాంగణంతోపాటు పరిసరాల్లోని వ్యవసాయ భూముల్లో విడిదిచేశారు. అందంగా బోనాలు చేసి స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి మల్లన్నను స్తుతించారు. బోనాలపై దీపాలు వెలిగించి శివతాండవం చేస్తూ ఆలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. సోమవారం జరిగే మహాజాతరకు భక్తులు భారీగా రానున్నారు.


భక్తులతో నిండిపోయిన ఐనవోలు ఆలయ ప్రాంగణం

దర్శించుకున్న ప్రముఖులు

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్ ఎంపీపీ మార్నేని మధుమతి తదితరులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

బీఆర్‌ఎస్ నేతల అసహనం

స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన బీఆర్‌ఎస్ నేతలు గేటుకు తాళం వేసి ఉండటంతో అసహనానికి గురయ్యారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజ్‌సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తదతరులు తూర్పువైపు నుంచి ఆలయంలోకి వచ్చారు. ముఖమండపం వద్ద గేటుకు తాళం వేయడంతో 20 నిమిషాలు నిలుచున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అదేవిధంగా ఉత్తర ద్వారం నుంచి వచ్చిన శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ గేటు వద్ద నిలిచిపోయారు. అధికారులు వచ్చి ప్రొటోకాల్ ప్రకారం తీసుకెళ్లి దర్శనం చేయించారు. ఒకేసారి రెండు వైపులా నుంచి నేతలు రావడంతో పోలీసులు గేట్లు తియడానికి ఆలస్యమైందని ఈవో తెలిపారు. అయితే జాతరలో మొదటిసారిగా ఉచిత వీఐపీ పాస్‌లను రద్దుచేశారు. వీవీఐపీపేరిట ఒక్కరికి రూ.500 టిక్కెట్ ఖరారు చేశారు. డీసీసీబీ చైర్మన్ రూ. 50వేలు చెల్లించి 100 పాసులు తీసుకున్నారు.

శివలింగానికి అలంకరణ

భోగి పర్వదినం ఆదివారం రోజున మల్లికార్జునస్వామి వారికి ఒగ్గుపూజారులు మేలుకొలుపు చేశారు. శైవాగమ పద్ధతిలో అర్చకులు ప్రాతఃకాలంలో విఘ్నేశ్వరపూజ శైవశుద్ధి పుణ్యాహవాచనం నిర్వహించారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములో అర్చకులు 11సార్లు నమ్మకం ఒకసారి చెమ్మకం చెప్పారు. పాలు, పెరుగు, నెయి, తేనే, పంచదార, పండ్లరసం, కొబ్బరినీరు బస్మోదం (విభూది) సువర్ణోదకం, గందోవకం, బిల్వోదకం, కుశోదకం, రుద్రకదోకంతో మంత్ర పఠనం చేసి స్వామి వారికి అభిషేకం చేశారు. అష్టోత్తర పుష్పాలతో (108) శివలింగాన్ని అలంకరించి మహానివేదన నీరాజన మంత్రపుష్పం తదుపరి తీర్థప్రసాద వితరణ చేశారు.


శివసత్తుల భక్తి పారవశ్యం

నేడు ప్రభ బండ్ల ప్రదర్శన

మకర సంక్రాంతిని పురస్కరించుకుని మల్లన్న సన్నిధిలో సోమవారం ఉత్తరాన పుణ్యాకాలము, విఘ్నేశ్వరపూజ పుణ్యాహవాచనము మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము బిల్వార్చన. మహానివేదన పూజలు నిర్వహిస్తారు. నీరాజనమంత్ర పుష్పం తీర్థప్రసాద వితరణ తోపాటు రాత్రి ప్రభల బండ్లు ప్రదర్శన, నైవేద్యంతో మార్నేని వంశీయుల దేవుడి రథం తిరుగనుంది.


స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్


స్వామి వారిని దర్శించుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ముస్లింలకు శ్రీరాముడి అక్షింతలు పంపిణీ

కొత్తగూడ, జనవరి 14 : మండలంలోని కోనాపురంలో ముస్లిం మహిళలకు ప్రజా ప్రతినిధులు, భక్తులు శ్రీరాముడి అక్షింతలను ఆదివారం అందజేశారు. గ్రామంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను సర్పంచ్ కొట్టెం సావిత్రి వజ్జయ్య, ఎంపీటీసీ నను బోతుల స్వప్న లింగన్నయాదవ్, ఉప సర్పంచ్ తక్కెలపల్లి దేవేందర్‌రావు, భక్తులు, గ్రామస్తులు ఇంటింటికి పంపిణీ చేశారు. గ్రామంలో ముస్లిం మహిళలకు శ్రీరాముడి అక్షింతలు అందజేయటంతో పాటు అయోధ్య రాముడి గుడి ఆహ్వానాన్ని అందజేశారు.

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

కేసముద్రం, జనవరి 14: కేసముద్రంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన క్రైస్తవ మతస్థుల క్యాలెండర్‌ను ఆదివారం ఆ సంస్థ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ పాస్టర్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాలు సోదరభావంతో కలిసిమెలిసి ఉండడమే మన దేశ సంస్కృతి అన్నారు. ఇందులో భాగంగానే క్రైస్తవుల కోసం ప్రత్యేకంగా క్యాలెండర్‌ను రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి, మండల అధ్యక్షుడు అప్పాల పేతురు, జోసెఫ్ సురేష్, ప్రభుజీవన్, ఇశ్రాయేలు, మహేందర్, సారంగపాణి, ఈశ్వర్, యాకూబ్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్ల మాయంపై యువకుల ఆందోళన

కేసముద్రం, జనవరి 14 : కేసముద్రం మండలం బేరువాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిల్వ చేసిన స్పోర్ట్స్ కిట్లు మాయమయ్యాయని ఆరోపిస్తూ ఆ గ్రామానికి చెందిన యువకులు ఆదివారం ఉదయం జీపీ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట యువకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బానోత్ అనీల్, గుగులోత్ చందులాల్, బానోత్ సురేష్, భూక్య రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరఫరా అయిన స్పోర్ట్స్ కిట్లను పాలక మండలి బాధ్యులే అమ్ముకున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఈ విషయంపై ఫిర్యాదు చేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నర్సింహులపేట, జనవరి 14 : చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందిన సంఘటన నర్సింహులపేట మండలం రామన్నగూడెంలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై, స్థానికులు తెలిపిన ప్రకారం... రామన్నగూడెం గ్రామానికి చెందిన జోగి చుక్కమ్మ(55) ఈ నెల 10న ఇంట్లో ఉన్న గ్యాస్ స్టవ్‌ను అంటుపెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో కాలి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గమనించి 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం హాస్పటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. కుమారుడు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.సతీష్ తెలిపారు.

గొల్లకుర్మలు అన్ని రంగాల్లో ముందుండాలి

తొర్రూరు, జనవరి 14 : గొల్లకుర్మలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందాలని జిల్లా వెటర్నరీ ఏడీ భూసాని వెంకన్న యాదవ్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో గొర్ల మేకల పెంపకదారుల సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో గొల్లకుర్మలు అనేక రకాలుగా వెనకబడి ఉన్నారని, అక్షరాస్యతలో గొల్ల కుర్మలు తక్కువ శాతం ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలను ఉన్నత చదవులు చదివించి అన్ని రంగాల్లో ముందుండేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు 50 శాతం సబ్సిడీతో ఫామ్స్ పెట్టుకునే విధంగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని, గొల్ల కురుమ యువకులు ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు పయ్యావుల యాకయ్య, బొల్లం అశోక్, బోజాలు, వెంకటేష్, మేకల కుమార్, మహేష్, వెంకన్న, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా గోదారంగనాథుల కల్యాణోత్సవం



తొర్రూరులో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఝాన్సీరెడ్డి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 14 : మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్‌లోని శ్రీ రామాలయంలో గోదా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ గోదారంగనాథుల కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. కల్యాణ వేదికపై గోదారంగనాథుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఎంవీ కృష్ణప్రసాద్, అర్చకులు గుడి రాధాకృష్ణమూర్తి, కౌశిక్ వేదమంత్రోచ్ఛరణల నడుమ కల్యాణాన్ని జరిపించారు. మకర సంక్రాంతి సందర్భంగా ఉత్తరాయణ పుణ్యకాలంలో శ్రీగోదా రంగనాథుల కల్యాణాన్ని జరిపిస్తే ప్రజలకు సుఖ శాంతులు, అష్టైశ్వర్యాలతో తులతూగుతారని అర్చకులు వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

● గార్ల : గార్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ దేవాలయంలో గోదా రంగనాథుల కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా జరిపించారు. దేవాలయంలో గోదారంగనాథుల ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రములు ధరింపచేసి వేదమంత్రాల నడుమ భక్తులను కనువిందు చేస్తూ కల్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు కాందూరి లక్ష్మీనారాయణచార్యులు వైభవంగా జరిపారు. కల్యాణ పీటలపై గార్ల సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ పద్మ, బుడిద అరుణ్‌గౌడ్ రాణి, బనుకు శ్రీనివాస్‌రావు ప్రమీల, మాటేటి హరిప్రసాద్ పద్మ, కాందూరి రామాంజచార్యులు, కొదుమూరి సీతారాములు శోభారాణి దంపతులు పాల్గొని కల్యాణం జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

● కేసముద్రం : మండలంలోని అమీనాపురం శ్రీ భూనీళా సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం గోదాదేవి, రంగనాథస్వామిల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాదేవి రచించిన తిరుప్పావై, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, మాంగళ్యధారణ ఆశీర్వచనం పూజా కార్యక్రమాలను జరిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్‌రెడ్డి, ఎస్‌ఐ వంశీధర్, సర్పంచ్ భట్టు శ్రీను, ఆలయ కమిటీ బాధ్యులు వోలం మురళి, కొయగూరి యాకూబ్ రెడ్డి, అంబటి మహేందర్‌రెడ్డి, చీకటి వెంకట్రాం నర్సయ్య, వోలం రాజేశ్వర్‌రావు, చిదిరాల వసంత రావు, వద్దిరాజు దేవేందర్, బచ్చు పరమేశ్వర్, అల్లం నాగేశ్వర్‌రావు, వోలం రమేష్, పొదిల నర్సింహారెడ్డి, పోకల శ్రీనివాస్, టి.వీరేష్ పాల్గొన్నారు.

● కురవి : మండలంలోని రాజోలు వరద రాజులస్వామి దేవాలయంలో శ్రీ గోదారంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణశాస్త్రి, బాలసుబ్రమణ్యంల వేదమంత్రోచ్ఛరణల నడుమ పుణ్యాహవచనం, అంకురార్పణ, తీర్థగోష్ఠి పూజలు నిర్వహించారు. ఆపై గ్రామానికి చెందిన సిరికొండ చలపతి రావు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఆలయ చైర్మన్ కలకోట రాము, బందెల వెంకట్‌రెడ్డి, పోచారపు ఉప్పలయ్య, చెవుల వెంకన్న, కలకోట మాధవరావు, తాటి వెంకన్న, మేకల గంగాధర్, నాగచారి, నారాయణరావు, సర్పంచ్ మస్తాన్ పాల్గొన్నారు.

● మరిపెడ రూరల్ : మండల కేంద్రంలోని శ్రీరామాలయంలో భోగిని పురస్కరించుకుని గోదా రంగనాథుల కల్యాణం ఘనంగా జరిపారు. రామాలయంలో గోదారంగనాథస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వెంకటనర్సింహాచార్యులు వేద మంత్రోచ్చారణల నడుమ భక్తి శ్రద్ధలతో కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంట్ల రంగారెడ్డి, గద్రేపల్లి జానకిరాములు, వుల్లి శ్రీను, గద్రేపల్లి కాంతారావు, గద్రేపల్లి శ్రీను పాల్గొన్నారు.

● తొర్రూరు : తొర్రూరులోని వేంకటేశ్వర స్వామి ఆలయం, వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాస భోగి పండుగ సందర్భంగా ఆదివారం గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ గోదా రంగనాథుల ఉత్సవ మూర్తులను అలంకరించి కల్యాణం జరిపించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరు ఒకేచోట చేరి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. కల్యాణం అనంతరం వార్డు కౌన్సిలర్లు, ఆలయ నిర్వాహకులు ఝాన్సీరెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, నర్కుటి గజానంద్, శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, పెదగాని సోమయ్య జలగం శ్రీను, కిషన్ యాదవ్, మెరుగు మల్లేశం, అశోక్‌రెడ్డి, మేకల కుమార్, రాంబాబు, ఆలయ అర్చకులు శ్యాంసుందర్, రాము, వేణు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లోని శ్రీరామాలయంలో గోదాదేవి-రంగనాథస్వామిల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



రాజోలులో గోదారంగనాథస్వామి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు



మరిపెడలో గోదా రంగనాథుల కల్యాణం జరిపిస్తున్న పూజారి, ఆలయ కమిటీ సభ్యులు



అమినాపురం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదారంగనాథుల కల్యాణోత్సవంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు భరత్‌చంద్‌రెడ్డి

స్ఫూర్తినిచ్చే సేవా కార్యక్రమాలు చేయాలి : ఎస్సై



వైద్య శిబిరంలో మందులు, పండ్లు పంపిణీ చేస్తున్న ఎస్సై వంశీధర్

కేసముద్రం, జనవరి 14 : అందరికీ స్ఫూర్తినిచ్చే విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని ఎస్సై ఎం.వంశీధర్ అన్నారు. దత్త విజయానంద తీర్థస్వామీజీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేసముద్రం మండలం సబ్‌స్టేషన్ తండాలో ఆదివారం దత్త హ్యూమన్ సర్వీసెస్, కేసముద్రం దత్త భక్తుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భక్తులు ముందుండడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరంలో తండావాసులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం రైల్వేస్టేషన్ ఆవరణలో అన్నదానం చేశారు. సర్పంచ్ గుగులోత్ వెంకన్న, డాక్టర్ కె.చంద్రశేఖర్, ఉప్పుల ఏకాంతం, కొప్పుల శంకర్, ఉప్పుల వంశీకుమార్, జి.విజయ్‌కుమార్, శ్రీను, వీరన్న, సోమేశ్వర్, వెంకటేష్, గణేష్, విశ్వేశ్వర్, భాస్కర్, సురేందర్, రాజు, ప్రభాకర్, కుమార్, సుమలత పాల్గొన్నారు.

ఆదివాసీలకు ఎంపీ సీటు కేటాయించాలి

▶▶ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డికి ఎట్టి వెంకన్న వినతి



జెన్నారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న వెంకన్న

మహబూబాబాద్ రూరల్,జనవరి 14 : మహబూబాబాద్ పార్లమెంట్ సీటును ఆదివాసీలకు కేటాయించాలని గూడూరు మండలం మర్రిమిట్ట గ్రామానికి చెందిన ఎట్టి వెంకన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డికి విన్న వించారు. మహబూబాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆది వారం భరత్‌చందర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్క రించారు. ఆదివాసీ తెగకు చెందిన తనకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ సీటు కు అవకాశం కల్పించాలని కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ములుగు, భద్రాచలం, ఇల్లందు, పినపాక నియోజకవర్గాల్లో ఆదివాసీలే ఎక్కువగా ఉన్నారని, దీంతో ఆదివాసీనైన తనకు అవకాశం కల్పిస్తే తప్పక గెలుస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెం వీరస్వామి, మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు, నాయకులు వాసం వీరస్వామి, తాటి సునీల్, పడిగె నాగేశ్వర్‌రావు, నాగయ్య, సదయ్య పాల్గొన్నారు.

కేసముద్రం విలేజిలో శ్రీకృష్ణ ఐక్యవేదిక ఏర్పాటు

కేసముద్రం, జనవరి 14 : కేసముద్రం విలేజిలోని యాదవ కులస్తులు కలిసి ఆదివారం నూతనంగా శ్రీకృష్ణ ఐక్యవేదికను ఏర్పాటు చేశారు. ఈ కమిటీ గౌరవ సలహాదారులుగా కొల్లూరు శ్రీనివాస్, ఎలగలబోయిన అనీల్, బోళ్ల శ్రీశైలం, దురేష్, సురేష్, కోడి సురేష్, కమిటీ సభ్యులుగా కాసాని ఐలయ్య తాతరబోయిన మహేష్, వేల్పుల ఐలయ్య, అశోక్, హరికృష్ణ, దురేష్, అశోక్, కుమార్, సురేష్, రాజశేఖర్‌లను నియమించారు.

జాతీయ సమైక్యతే కాంగ్రెస్ ధ్యేయం

▶▶ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు

మహబూబాబాద్ రూరల్, జనవరి 14: జాతీయ సమైక్యతే కాంగ్రెస్ ధ్యేయమని ఆ పార్టీ జిల్లా నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు అన్నారు. భోగి, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా ఆదివారం మహబూబాబాద్‌లో జోడో యాత్ర పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మలిదశ జోడో యాత్ర దేశ సమగ్రతకు, ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు అని అభివర్ణించారు. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ రాజధాని ఇంఫాల్ నుంచి రాహుల్‌గాంధీ జోడో యాత్ర ప్రారంభించారని పేర్కొన్నారు. 15 రాష్ట్రాలు, వంద లోక్‌సభ స్థానాల గుండా సాగే భారత్ జోడో యాత్ర 66 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నూర్‌భాష సంఘం జిల్లా అధ్యక్షుడు ఫయాజ్, జిల్లా నాయకులు కోడి మహాలక్ష్మయ్య, అలువాల లాలయ్య, సాగర్, సురేష్, షఫీ, రోహిత్, హేమంత్ పాల్గొన్నారు.

వైభవంగా భోగి

(5వ పేజీ తరువాయి)

● మరిపెడ మునిసిపల్ కేంద్రంలో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు చిన్నారిపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. మురారిశెట్టి మానసనాథ్, శ్రావణి, వివేక్, ఉప్పలయ్య, రమాదేవి, ఉపేందర్, సుబ్బులు, తిరుపతయ్య మారం లక్ష్మి పాల్గొన్నారు.

● దంతాలపల్లి మండలంతో పాటు పెద్దముప్పారం, దాట్ల గ్రామాల్లో కుటుంబసభ్యులు చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సుష్మిత, రవీందర్, నరేష్, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

● నర్సింహులపేట మండల కేంద్రంతో పాటు బొజ్జన్నపేట, కౌసల్యదేవిపల్లి,రామన్నగూడెం, కొమ్ములవంచ, పెద్దనాగారం, వంతడుపుల, ముంగిమడుగు, పడమటిగూడెం గ్రామాల్లో భోగి వేడుకలు నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీ సీలు పాల్గొన్నారు.

● తొర్రూరులో తెల్లవారుజాము నుంచే భోగి మంటలు వేశారు. ఆపై మహిళలు ముగ్గులు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు.

● గార్ల మండలం రాంపురంలో వెల్లంకి లక్ష్మీ నారాయణ జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. పలు గ్రామాల్లో భోగి మంటలు వేసుకుని ఉత్సవాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, గార్ల ఎస్సై జినత్‌కుమార్, ఉపసర్పంచ్ ఎడవెల్లి నవత, వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్, మాగం లోకేష్, రమేష్ జంపాల వెంకన్న పాల్గొన్నారు.

● డోర్నకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో, మునిసిపల్ కేంద్రంలో మహిళలు తెల్లవారుజామున రంగురంగుల ముగ్గులు వేశారు. యువకులు కొన్నిచోట్ల భోగిమంట వేసి స్నేహితులతో ఆనందంగా గడిపారు. ఉయ్యాలవాడలో తాల్లూరి బాబు యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిల్కోడులో యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు.

● కొత్తగూడ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మహిళలు ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెన్యతండాలో ఎంపీపీ బానోత్ విజయరూప్‌సింగ్, సాధిరెడ్డిపల్లిలో జడ్పీటీసీ పుష్పలత పాల్గొన్నారు.

● భోగి పండుగను పురస్కరించుకుని కురవి శ్రీ వీరభద్రస్వామి దేవాలయానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. వాహన పూజల కోసం బారులుతీరారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు భోగి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.



మహబూబాబాద్‌లోని సెవెన్ హిల్స్‌లో భోగి మంటలు వేస్తున్న అపార్ట్‌మెంట్ వాసులు



మహబూబాబాద్‌లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న వాసవి వనిత క్లబ్ బాధ్యులు



మహబూబాబాద్ మండలం కంబాలపల్లిలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



మహబూబాబాద్‌లో భోగి మంటలు వేస్తున్న వార్డు కౌన్సిలర్ హర్షిక రావీష్



మహబూబాబాద్ 13వ వార్డులో ముగ్గులను పరిశీలిస్తున్న నిర్వాహకులు



కేసముద్రంలో జై శ్రీరాం నినాదంతో ముగ్గు వేసిన మహిళ

ముగిసిన జిల్లా స్థాయి క్రీడలు

గూడూరు, జనవరి 14: క్రీడలు ఉజ్వల భవిష్యత్‌కు దోహదపడతాయని ఎల్ ఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఎండీ లింగాల రాధాసుధీర్‌రెడ్డి అన్నారు. గూడూరు మండలం మదనాపురంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని లింగాల పద్మ వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం ఈ నెల 12 నుంచి నిర్వహించిన జిల్లా స్థాయి గ్రామీణ క్రీడోత్సవాలు కబడ్డీ, వాలీబాల్, షటిల్, క్రికెట్, చెస్, క్యారమ్స్ పోటీలు ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా లింగాల రాధాసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... యువత ఉజ్వల భవిష్యత్ కోసం క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. గ్రామీణ స్థాయి క్రీడల అభివృద్ధికి ప్రభుత్వాలు పెద్దపీట వేయాలన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ వాసుదేవరెడ్డి, లింగాల యాదవరెడ్డి, వాల్యమోహన్, మాలతి, బాలాజీ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శ్రీను, వెంకన్న, అజయ్, కరుణాకర్, కృష్ణ, ఆరోగ్యం, మహేందర్, నరేష్, విష్ణు, సాయి, రాజు పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న మేనేజర్ వాసుదేవరెడ్డి

కల్వలలో షటిల్ పోటీలు

కేసముద్రం, జనవరి 14: కేసముద్రం మండలం కల్వలలో సెవెన్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన షటిల్ డబుల్స్ పోటీలు శనివారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో బొగ్గుల రాజేష్, గండి సాయిచంద్‌లు ప్రథమ స్థానం, కేశవ్ పటేల్, మార్గం ముఖేష్‌లు ద్వితీయ స్థానం సాధించారు. విజేతలకు సర్పంచ్ గంట సంజీవరెడ్డి, బొగ్గుల నాగయ్యలు నగదు బహుమతి అందజేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

కేసముద్రం, జనవరి 14: కేసముద్రంలోని గాంధీ సెంటర్‌లో ఆదివారం హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా లయన్స్‌క్లబ్ సభ్యుడు రాపోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్, చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.చంద్రశేఖర్, పాస్ట్ జడ్‌సీ యర్సం శ్రీరాములు, చింత కరుణాకర్, మడిపెద్ది వెంకటేష్ పాల్గొన్నారు.

పతంగులు ఆడుకుంటూ తప్పిపోయిన చిన్నారులు

తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 14 : మహబూబాబాద్ పట్టణం పాత కలెక్టరేట్ సమీపంలోని ఎర్రబోడు కాలనీకి చెందిన ముగ్గురు చిన్నారులు పతంగులు ఆడుకుంటూ తప్పిపోయారు. ఇంటి దారి తెలియకుండా తిరుగుతున్న చిన్నారులను గమనించిన సమీప కాలనీవాసులు డయల్ 100కు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న టౌన్ ఎస్సై చిన్నారులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి వారు చెప్పిన వివరాల ఆధారంగా తల్లిదండ్రులను పిలిపించి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. పతంగులకు వాడే మంజా దారం వల్ల ప్రజల ప్రాణాలకు హానీ కలుగుతుందని, దీనిని ఉపయోగించకూడదని సూచించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం : ఎస్సై

మహబూబాబాద్ రూరల్, జనవరి 14 : క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని పట్టుదలతో రాణిస్తే విజయం తథ్యమని మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపికరెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు జమాండ్లపల్లిలో జేపీఎల్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దీపికరెడ్డి మాట్లాడుతూ... క్రీడల వల్ల స్నేహభావం పెంపొందడంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ముత్యాలమ్మగూడెం విజయ్-11 జట్టు ప్రథమ స్థానంలో నిలువగా రూ.15,116 నగదుతో పాటు మెమోంటో, రన్నరప్ జట్టు జమాండ్లపల్లి యంగ్ స్టార్ నరేష్ టీంకు రూ.8,116లతో పాటు మెమోంటోను అందించారు. నగదు దాత నామిరెడ్డి వెంకట్‌రెడ్డి-పార్వతమ్మల జ్ఞాపకార్థం నామిరెడ్డి సీతారామిరెడ్డి-హమేంద్రాదేవిలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టోజు రవీంద్రాచారి, సింగంశెట్టి బాబురావు, నరేష్, విజయ్, నవీన్, సాయి, యాకన్న, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న రూరల్ ఎస్సై దీపికరెడ్డి